ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 19.08.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన ఈరోజు జరిగిన కేబినెట్ సమావేశంలో 13 వేల 41 కోట్ల రూపాయలు విలువ చేసే అయిదు ప్రాజెక్ట్ లను ఆమోదించారు.
2. తక్కువ ఖర్చుతో ఎక్కువ సామర్థ్యం గ ల మౌలిక సదుపాయాలను అభివృద్ధి పరచడం ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర రోడ్డు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు.
3. దక్షిణ మండలి సమితి సమావేశం రేపు కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన తమిళనాడులోని మహాబలిపురంలో జరుగుతుంది.
4. గాలే క్రికెట్ టెస్ట్ లో భారత్ శ్రీలంకను 165 పరుగుల తేడాతో ఓడించింది.

**REV CABINET – PROJECTS:**

కేంద్ర మంత్రివర్గం ఈరోజు నాలుగు రైల్వే ప్రాజెక్టులతో సహా ఐదు ప్రాజెక్టులకు, ఒక హైవే ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన కేబినెట్ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్ర మంత్రివర్గం ఈరోజు 13 వేల 41 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులను ఆమోదించిందని సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలియజేశారు.

**బైట్ ... అశ్విని వైష్ణవ్, రైల్వే ప్రాజెక్టులు**

పశ్చిమ బెంగాల్, ఒడిశా, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఎనిమిది జిల్లాలను రైల్వేకు సంబంధించిన నాలుగు మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులు కవర్ చేస్తాయని మంత్రి చెప్పారు. ఖరగ్పూర్-భద్రక్ నాలుగో లైన్, భద్రక్-హరిదాస్పూర్ నాలుగో లైన్, గుమ్మిడిపూండి-గూడూరు మూడు నాలుగో లైన్, కటక్-పారాదీప్ మూడు నాలుగో లైన్. దీనివల్ల భారతీయ రైల్వే నెట్‌వర్క్‌కు దాదాపు 410 కిలో మీటర్లు అదనంగా కలుస్తాయి. 9 వేల 450 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఉన్న ఈ ప్రాజెక్టులు 2030-31 నాటికి పూర్తవుతాయని అశ్విని వైష్ణవ్ తెలిపారు. పెరిగిన లైన్ సామర్థ్యం రవాణా

సౌలభ్యాన్ని గణనీయంగా పెంచుతుందని, దీనివల్ల భారతీయ రైల్వేలకు మెరుగైన నిర్వహణ సామర్థ్యం, సేవల్లో విశ్వసనీయత చేకూరుతుందని మంత్రి చెప్పారు. ఈ ప్రతిపాదిత మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులు దాదాపు 60 లక్షల జనాభా కలిగిన సుమారు 6 వేల 448 గ్రామాలకు కనెక్టివిటీని మెరుగుపరుస్తాయి.

కుల్దిహా వన్యప్రాణుల అభయారణ్యం, భిత్తరకనిక నేషనల్ పార్క్, మా భద్రకాళి ఆలయం, మా ధమరాయ్ ఆలయం, పంచలింగేశ్వర ఆలయం, పులికాట్ సరస్సు, నేలపట్టు అభయారణ్యం, శ్రీ వీరరాఘువ పెరుమాళ్ ఆలయం, ధబలేశ్వర ఆలయం, లలితగిరి వంటి దేశంలోని అనేక ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు రైలు కనెక్టివిటీ మెరుగవుతుంది. బొగ్గు, ఇనుప ఖనిజం, సిమెంట్, ఇనుము ఉక్కు, కంటైనర్లు, ఆటోమొబైల్స్ ఆహార ధాన్యాల వంటి వస్తువుల రవాణాకు ఈ ప్రాజెక్టులు అత్యవసర మార్గాలుగా ఉన్నాయి. బీహార్‌లోని 22వ జాతీయ రహదారి ముజఫర్‌పూర్-సితామర్హి-సోన్‌బర్సా సెక్షన్‌ను ఫోర్-లేన్ స్టాండర్డ్‌గా అప్‌గ్రేడ్ చేయడానికి కూడా కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని అశ్విని వైష్ణవ్ తెలిపారు. 3 వేల 590 కోట్ల రూపాయలకు పైగా మొత్తం మూలధన వ్యయంతో హైబ్రిడ్ అన్యుటీ మోడ్ కింద 82.57 కిలో మీటర్ల ఈ ప్రాజెక్ట్ అభివృద్ధి చేయబడుతుందని ఆయన చెప్పారు. బీహార్ విస్తరిస్తున్న నేషనల్ హైవే నెట్‌వర్క్‌తో దీనికున్న అనుసంధానం కారణంగా ఈ ప్రాజెక్ట్ అత్యంత వ్యూహాత్మక ఆర్థిక ప్రాముఖ్యతను కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు.

NSD

**VAISHNAW-ON-ECONOMY**

భారతదేశ ఆర్థిక వృద్ధి ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందని, దేశం 6 నుండి 8 శాతం శ్రేణిలో వృద్ధి చెందుతోందని సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. సామాజిక, డిజిటల్ భౌతిక మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు, సమగ్ర వృద్ధి, తయారీపై బలమైన దృష్టి అనే నాలుగు కీలక రంగాలు ఈ వృద్ధి కథనాన్ని నడిపిస్తున్నాయని ఆయన చెప్పారు.

బైట్ ... అశ్విని వైష్ణవ్, ఎకానమీ

న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన ఉత్తర ప్రదేశ్-జపాన్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ 2026నుద్దేశించి మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రసంగించారు.

NSD

**GADKARI--CONFERENCE**

ప్రభుత్వ ప్రాధాన్యత ఖర్చుతో కూడుకున్నదిగా ఉంటూనే అధిక నాణ్యత గల మౌలిక సదుపాయాలను అందించడమేనని కేంద్ర రోడ్డు, రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈరోజు చెప్పారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని ఆయన చెప్పారు. న్యూఢిల్లీలో జరిగిన నాల్గవ టన్నెల్స్ అండ్ బ్రిడ్జెసెస్ కాన్ఫరెన్స్ 2026ను ఉద్దేశించి మంత్రి నితిన్ గడ్కరీ ప్రసంగించారు.

NSD

**YOUNG WORKFORCE REPORT:**

**మన** దేశంలో అధికారిక ఉపాధి వృద్ధిని యువ కార్మికులు ముందుకు నడిపిస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జెనరేట్ అయిన కొత్త యూనివర్సల్ అకౌంట్ నంబర్లలో 79 శాతం మంది 18 నుండి 30 సంవత్సరాల మధ్య వయస్సు గారే ఉన్నారు. 'పల్స్ ఎఫ్‌వై2026' నివేదిక తెలియజేసింది. ఆ సంవత్సరంలో 57 వేలకు పైగా కొత్త యూఏఎన్‌లు జెనరేట్ అయ్యాయి. ఇందులో 21 నుండి 25 సంవత్సరాల వయస్సు గలవారు 35 శాతానికి పైగా ఉండి, అధికారిక ఉపాధి రంగంలోకి ప్రవేశిస్తున్న అతిపెద్ద సమూహంగా నిలిచినట్లు నివేదికలో వెల్లడించారు. 2024-25లో కొత్త ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ చందాదారులలో దాదాపు 59 శాతం మంది 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గలవారేనని, ఇది భారతదేశ అధికారిక ఆర్థిక వ్యవస్థకు యువ కార్మికుల పెరుగుతున్న పాత్రను హైలైట్ చేస్తోందని ఆ నివేదిక కనుగొంది.

NSD

**PRALHAD-MEETING**

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించే కార్యక్రమం అమలును సమీక్షించడానికి కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఈరోజు ఉన్నత విద్యా శాఖాధికారులతో సమావేశమయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో చేసిన ప్రకటన ఆధారంగా ఈ కార్యక్రమాని రూపొందించారు.

NSD

**SHAH - TAMIL NADU MEETING**

సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా రేపు తమిళనాడులోని మహాబలిపురంలో అధ్యక్షత వహించనున్నారు. ఈ కౌన్సిల్‌లో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు తెలంగాణ రాష్ట్రాలు, అలాగే పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులు లక్షద్వీప్ కేంద్ర పాలిత ప్రాంతాలు సభ్యులుగా ఉన్నాయి. ఈ సమావేశానికి దక్షిణ ప్రాంతానికి చెందిన సభ్య రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, ముఖ్యమంత్రులు, అడ్మినిస్ట్రేటర్లతో పాటు ప్రతి రాష్ట్రం నుండి ఇద్దరు సీనియర్ మంత్రులు హాజరవుతారు. ప్రభఉత్వ ప్రధాన కార్యదర్శుల స్థాయిలో జోనల్ కౌన్సిల్ ఒక స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ తెలిపింది. రాష్ట్రాలు ప్రస్తావించిన అంశాలను ముందుగా జోనల్ కౌన్సిల్ స్టాండింగ్ కమిటీ పరిశీలనకు సమర్పిస్తారని, అక్కడ చర్చించిన తర్వాత మిగిలిన అంశాలను ఆమోదం కోసం జోనల్ కౌన్సిల్ సమావేశం ముందు ఉంచుతారని ఆ ప్రకటన పేర్కొంది.

NSD

**EVE.-PREZ--IIS-OFFICERS**

పౌరులకు సమాచారం అందించడానికి, వారిని భాగస్వామ్యం చేయడానికి మాత్రమే కాకుండా, వారి ఆందోళనలను ఆలకించి, అర్థం చేసుకోవడానికి తగినవిధంగా స్పందించడానికి సోషల్ మీడియా వేదికలను ఉపయోగించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ప్రభుత్వ ఉద్యోగులకు సూచించారు. సమాచారం వేగంగా ప్రయాణించేటప్పుడు, అధికారిక సమాచార ప్రసారానికి విశ్వసనీయత ప్రజా ప్రయోజనమే మార్గదర్శకం కావాలని ఆమె చెప్పారు. రాష్ట్రపతి భవన్‌లో ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్ ఆఫీసర్ ట్రెయినీలతో భేటీ అయిన సందర్భంగా రాష్ట్రపతి ఈ వ్యాఖ్యలు చేశారు.

NSD

**US-IRAN**

అమెరికా సైనిక బలగాలకు సహాయం చేయవద్దని లేదా సహకరించవద్దని పెర్షియన్ గల్ఫ్ దక్షిణ తీర దేశాలను ఇరాన్ సాయుధ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ మేజర్ జనరల్ అలీ అబ్దొల్లాహి హెచ్చరించారు. ప్రాంతీయ స్థావరాల వద్ద జరుగుతున్న సైనిక కార్యకలాపాలను టెహ్రాన్ నిశితంగా పరిశీలిస్తోందని

సాయుధ దళాల చీఫ్ తెలిపారు. అమెరికా-ఇరాన్ ఘర్షణ నాల్గవ నెలలోకి ప్రవేశించిన తరుణంలో, పశ్చిమాసియాలో తమ సైనిక ఉనికిని తగ్గించుకునే దిశగా పెంటగాన్ తన బలగాల మోహరింపును మదింపు చేస్తున్న సమయంలో ఈ హెచ్చరిక జారీ చేసింది.

NSD

**BWF BADMINTON**

బీడబ్ల్యూఎఫ్ బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో, భారతదేశానికి చెందిన మిక్స్‌డ్ డబుల్స్ జోడీ ధ్రువ్ కపిల తనిషా క్రాస్టో న్యూఢిల్లీలో ప్రీ-క్వార్టర్ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లారు. హోమ్ ఫేవరెట్లు సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి చిరాగ్ శెట్టి కూడా వాక్‌ఓవర్ లభించడంతో ప్రీ-క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించారు. అయితే, పురుషుల సింగిల్స్ ఆటగాడు లక్ష్య సేన్ ఉమెన్స్ సింగిల్స్ క్రీడాకారిణి ఉన్నతి హూడా టోర్నీ నుండి నిష్క్రమించారు.

NSD

**MEN’S CRICKET**

గాలేలో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో తొలి టెస్ట్‌లో ఆతిథ్య శ్రీలంకపై భారత్ 165 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో భారత్ రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-సున్నా తేడాతో ఆధిక్యంలో నిలిచింది. 372 పరుగుల లక్ష్య ఛదనతో బరిలోకి దిగిన శ్రీలంక, 5వ రోజు లంచ్ తర్వాత సెషన్‌లో 206 పరుగులకు ఆలౌట్ కావడంతో భారత్ ఘన విజయం సాధించింది.

NSD

**PARAS EP-I 19.08.2026**

**REV CABINET - PROJECTS**

The Union Cabinet today approved five projects, including four railway projects and one highway project. Briefing media after the Cabinet meeting in New Delhi today, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said that the projects worth 13 thousand 41 crore rupees were approved today by the Union Cabinet under the leadership of Prime Minister Narendra Modi.

Mr Vaishnaw informed that four multitracking projects of Railway will cover eight districts across West Bengal, Odisha, Tamil Nadu and Andhra Pradesh. These projects are Kharagpur Bhadrak 4th line, Bhadrak - Haridaspur 4th line, Gummidipundi - Gudur 3rd and 4th line and Cuttack - Paradeep 3rd and 4th line. This will add about 410 kilometer to Indian Railways network. Mr Vaishnaw informed that with total estimated cost of nine thousand 450 crore rupees, the projects are scheduled for completion by 2030-31. The Minister said that the increased line capacity will significantly enhance mobility, resulting in improved

operational efficiency and service reliability for Indian Railways. The proposed multi-tracking projects will enhance connectivity to approximately six thousand 448 villages, which are having a population of about 60 lakhs.

**(Byte - Ashwini Vaishnaw)**

The proposed capacity enhancement will improve rail connectivity to several prominent tourist destinations across the country, including Kuldiha Wildlife Sanctuary, Bhitarkanika National Park, Maa Bhadrakali temple, Maa Dhamarai temple, Panchalingeswar Temple, Pulicat Lake, Nelapattu Bird Sanctuary, Lord Veeraraghava Perumal Temple, Dhabaleswar Temple and Lalitgiri (a Buddhist site). The projects are essential routes for transportation of commodities such as coal, iron ore, cement, iron and steel, container, automobile and food grains.

Mr Vaishnaw informed that Union Cabinet has also approved the upgradation of the Muzaffarpur-Sitamarhi-Sonbarsa Section of NH-22 to four-Lane Standard in Bihar. He said, the 82.57 kilometer project will be developed under the Hybrid Annuity Mode at a total capital cost of over three thousand 590 crore rupees. He said, the proposed project holds significant strategic and economic relevance due to its integration with Bihar's expanding National Highway network. The project is expected to enable faster and safer movement of passengers and freight, improve travel efficiency and strengthen regional connectivity. It has been designed for a speed of 100 kilometer per hour with an average speed of 80 kilometer per hour, ensuring fast and safe travel.

<><>ANUPAM/PHONE/DIPENDRA/1553

**<><><>**

Road Transport and Highways Minister Nitin Gadkari today said the government's foremost priority is to provide high-quality infrastructure while maintaining cost-effectiveness. He emphasized that there can be no compromise on the quality of infrastructure development. Mr Gadkari was addressing the fourth edition of the Tunnels and Bridges Conference 2026 in New Delhi.

**<><><>**

Union Minister of Education Pralhad Joshi today met with senior officials of the Department of Higher Education to review the implementation of the initiative to provide free online coaching to youth preparing for competitive examinations. The programme builds on the announcement made by Prime Minister Narendra Modi during his Independence Day address.

**<><><>**

President Droupadi Murmu today advised public servants to use social media platforms not only to inform and engage citizens, but also to listen to their concerns, understand them and respond appropriately. She stressed that when information travels rapidly, accuracy, credibility and public interest must always guide official communication. She said this during her interaction with the Officer

Trainees of Indian Information Service and Indian Statistical Service at Rashtrapati Bhawan.

**<><><>**

**PARAS EP-I 19.08.2026**

**YOUNG WORKFORCE REPORT**

Young workers are driving the growth of India's formal employment, with 79 per cent of new Universal Account Numbers generated during 2025-26 belonging to people aged between 18 and 30 years. According to a report, Pulse FY2026, more than 57,000 new UANs were generated during the year. The 21 to 25 age group accounted for over 35 per cent of these accounts, making it the largest group entering formal employment.

The report also found that nearly 59 per cent of new Employees' Provident Fund Organisation subscribers in 2024-25 were aged between 18 and 25, highlighting the growing contribution of young workers to India's formal economy.

According to the report, nearly 64,000 apprenticeship contracts were facilitated under the National Apprenticeship Promotion Scheme. The automotive sector accounted for more than 51 per cent of these contracts. Women accounted for nearly 28 per cent of new UANs generated during 2025-26 and received 26 per cent of apprenticeship contracts.

The report also highlighted the growing importance of smaller cities, with nearly 69 per cent of the workforce deployed across tier-II and tier-III cities. It said India's organised workforce is also becoming more educated. Around 96 per cent of workers have completed at least Class 10, while 61 per cent have completed Class 12 or higher. About 30 per cent hold graduate or postgraduate qualifications.

**<><><>**

**RR/PTI/1659 Hrs**

Iran's Armed Forces Chief of Staff, Major General Ali Abdollahi, has warned that countries on the southern shores of the Persian Gulf should not assist or facilitate US military forces. The Armed Forces Chief said, Tehran is closely monitoring military activity at regional bases. His warning comes as the US-Iran conflict enters its fourth month, while the Pentagon evaluates its military footprint in West Asia with a view to reducing its presence.

**<><><>**

In the BWF Badminton World Championships, India’s mixed doubles pair of Dhruv Kapila and Tanisha Crasto stormed into the pre-quarterfinals in New Delhi. Home favourites Satwiksairaj Rankireddy and Chirag Shetty have also advanced to the pre-quarterfinals after receiving a walkover. However, Men's Singles player Lakshya Sen and women's singles player Unnati Hooda bowed out of the tournament.

**<><><>**

In Men’s Cricket, India beat host Sri Lanka by 165 runs in the first Test of the two-match series in Galle today. India now leads the two-match series, 1-nil. Chasing a target of 372, Sri Lanka were bowled out for 206 during the post-lunch session on Day 5, handing India a comfortable victory.